వలెను

, ప్రజలవారికి పనికివచ్చు
లోగిన - యింటియన్ బార్లే
"పాస్టన్-పర్" అగు బ్రాండు యెజుట్టు,
ఫ్లేవర్లు వారా

J SMITH & CO,
Ayurvedic Chemists
Dacca (Bengal)

ఆంధ్రపత్రిక.

మంచి లాభాలు

, ప్రస్తుత, బంగారం,
లాభాలు మెవలైనవ్యాపారంలో మంచి
లాభాలు సంపాదించగల నిపుణుల
సహాయమును మీ విషయములలో
వారి సలహాను

RAMNARAYAN PODDAR & CO,
Karim Chambers, Hamam St,
Fort Bombay
Tel 'Ramlami
Phone 31554 31248

The Andhra Patrika, Madras. } Regd No 1118. Vol 32 SATURDAY. 30th June, 1945 No 76 వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.



వైస్రాయి వేవెలును గాంధీ మహాత్ముడు మొదటసారి చూడబోయినప్పుడు వైస్రాయి స్పెషలు రిక్షాలో వెడుకూడుండగా తీసిన బొమ్మ

వైస్రాయిని మొదటిసారి చూచివస్తున్నప్పటి బొమ్మ

గాంధిజీబసకు జిన్నా ఆగమనం

రాజప్రతినిధి సలహా ఫలితం

లీగ్ 'సహాయనిరాకరణం' జరిపినా పథకాన్ని అమలుపరుస్తాననివేవెల్

(ఒక ప్రముఖ విలేఖరి)

సిమ్లా, జూన్ 29 ఇతరాత్రి మహాత్మునిబస 'మనోహర్ విల్లా'కు వచ్చి లీగ్ అధ్యక్షులు జిన్నాసాహెబ్ గాంధిజీని కలుసుకొన్నట్లు రూఢిగా తెలుస్తూ ఉన్నది

తన సూచనలకు గాంధిజీని ఒప్పించడానికే జిన్నాసాహెబ్ గాంధిజీవద్దకు వచ్చినట్లుకూడా తెలియవస్తున్నది

సింలా సమావేశంలో జరిగిన తాత్కాలిక ఒప్పందములలో ఒకటి కార్యవర్గసభ్యుల విషయమై అందరూ అంగీకరించి ఒకేఒక పట్టికను వేవెలుకు అందచేయడం

రెండవది వైస్రాయి వేవెలు నాయకత్వమును అంగీకరించడానికి సంబంధించినది

అందుచేత కేవలము తనవారిపేర్లను సూచింప నిరాకరించుటద్వారా ఎవ్వరూ సభను భగ్నంచేయలేరు కాన్ఫరెన్సే మొత్తము పట్టికను నిర్ధారణ చేయవలసి ఉన్నది

బహుశ లార్డు వేవెలు ఈ విషయాన్ని జిన్నా సాహెబ్‌కు జ్ఞప్తికంచెసి, సభ ఎలాగైనా కార్యవర్గసభ్యుల పట్టికను సూచించి తీరుతుందని హెచ్చరించినారని తెలుస్తున్నది అంతేగాక ఆ పట్టికను అనుసరించి తాను కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తాననికూడా వేవెలు తెలిపినారని గట్టిగా విశ్వసిస్తున్నారు

"మీరు సహాయనిరాకరణం చేసినానేమ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసి తీరుతాను" అనే మొన్నటి జిన్నా వేవెల్ సమావేశం తలపున వేవెల్ అన్నమాట!

ఆతరువాత జిన్నాసాహెబ్‌ను గాంధిజీ నికలుసుకోవలందిగా వేవెల్ సలహా ఇచ్చినారు గాంధిజీని ఒప్పించగలమనికూడా వేవెల్ చెప్పినాడు

గాంధిజీ జిన్నాసాహెబ్‌కు లొంగిపోగాడెకో అని కొందరు భయపడుచున్నారు కాని ఆజాద్ పక్షంలో జాతీయ ముస్లింల హక్కులు సురక్షితంగానే ఉండగలవు కాంగ్రెస్ జాతీయతను గాంధిజీ రక్షించగలరు

కాన్ఫరెన్సు జయాపజయముల భారత వేవెల్ మీదకూడా ఉండబోదేమో

జిన్నా షికారు

కొంతమంది స్నేహితులను వెంట బెట్టుకొని జనాబ్ జిన్నా బజారుకు షికారు వెళ్లారు

జిన్నాతో సమాధానపడవలసిన బాధ్యత కాంగ్రెసుకు లేదు ముందుగా కాంగ్రెస్-లీగ్ పెండింగు జరగాలని పత్రికలు వ్రాయడం సబబుగా లేదు

జిన్నాతనకు తానుగావచ్చి గాంధిజీని చూడటం విశేషం తనకు గాంధిజీపట్ల ఆయన ప్రదర్శించిన జాలి ప్రవర్తన ఈ సందర్భంలో జ్ఞాపకం రాకమానవు 1939 లో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమునకు రావలసినదని ఆహ్వానించినప్పుడు, ఆయన తిరస్కరించి 1940 లో లాహోరు లీగ్ కార్యవర్గానికి కలిసి తన కారులో పోకూడదని గాంధిజీ చేసిన సూచనను అంగీకరించక పోవలసి, 1944 రాయచారి సమయంలో గాంధిజీని ఒక పర్యాయమైనా దర్శించి రాకపోవడము, తన ఇంటికి వచ్చి కలిసికోమనడము మొదలైన సంగతులు ఇప్పుడు జ్ఞాపకమునకు రాకపోవు, అయితే ఇపుడా కోరికంతా పోయినది ఆగస్టు తీర్మానము ఉపసంహరించితేనే కాంగ్రెసుతో రాయబారము నడుపుతానని, ముస్లిం లీగును ముస్లిం ప్రతినిధిగా స్థిరంచవలెనే ఆర్భాటములు, అమెరికా లిల్లింగ్లో బెదరింపులను వేవెలుగారు మరచినట్లుగా, జిన్నాగారు కూడా మరచిపోయినారు

నెహ్రూకు ఆజాద్ పిలుపు

అత్యవసరసమాలోచనలనిమిత్తం సిమ్లాకు తక్షణమే రావలసిందని

సిమ్లా, జూన్ 29 అత్యవసరమైన సమాలోచనలు జరపవలసి వున్నది కాబట్టి, తక్షణమే సిమ్లాకు రావలసిందని రాష్ట్రపతి మౌలానా ఆజాద్ పండిట్ జవహరిలాల్ నెహ్రూకు తంతివార్తపంపాడు

పండిట్ నెహ్రూ ప్రస్తుతం అలహాబాద్‌లోని ఆనందభవనంలో వున్నాడు

రాష్ట్రపతి ఆజాద్ పంపిన తంతివార్త ఆనందభవనానికి ఈ ఉదయం (29 న తేదీ) అందింది ఈ కబురు అందిన వెంటనే సిమ్లా నుంచి పండిట్ నెహ్రూగారు "ట్రంక్ టెలిఫోను కాల్"కూడా వచ్చింది.

ట్రంకు టెలిఫోన్‌ద్వారా పండిట్ నెహ్రూను మౌలానా ఆజాద్ కార్యదర్శులు పిలిచారు తంతివార్తలో వ్రాసిన వార్తనే టెలిఫోనులో కూడా ఒకవారిలాలు నెహ్రూకు తెలియజేశారు అత్యవసరంగా సిమ్లా రావలసిందన్నదే ఈ వారిలోని విశేషం

ఢిల్లీలో పండిట్ నెహ్రూ సిమ్లా సమావేశంలో పాల్గొనే చేరతారని మౌలానా ఆజాద్ కోరుకుంటున్నట్లు తెలుస్తున్నది ఎల్కా నుంచి నెహ్రూగారు కారులో సిమ్లాకు తీసుకు పోవడానికి ఏర్పాట్లు జరిగినవి రేపటి ఉదయమే సిమ్లాకు రావలసిందని మౌలానా ఆజాద్ కోరుతున్నట్లు ఆయన కార్యదర్శి పండిట్ నెహ్రూకు ట్రంక్ టెలిఫోన్ ద్వారా తెలియజేశారు

30 వ తేదీ మధ్యాహ్నానికి పండిట్ నెహ్రూ సిమ్లా చేరుతాడని అంటున్నారు

పిలుపు అంతర్యం

మౌలానా నెహ్రూకు ఆజాద్ పంపిన ఆహ్వానము పిలుపులను సమావేశ కార్యక్రమంలో సూచితమైనది ఏర్పడిందని, సమాలోచనలకూ, సలహాకూ నెహ్రూ సిమ్లాలో వుండవలసిన అగత్యం కలిగిందనీ అనుకోవలసివస్తున్నది

ఆజాద్‌కు నెహ్రూతంతి

అలహాబాద్, జూన్ 29 పండిట్ నెహ్రూ ఆజాద్‌కు ఈ రోజు తంతివార్త పంపించారు "వర్కింగ్‌కమిటీ సమావేశం కోసం ఆగస్టు నేనే లేదు, ఎప్పుడైనా బయలుదేరి వస్తున్నా"

పండిట్ నెహ్రూ సిమ్లా ప్రయాణమైనది రేపు ఉదయం 6 గంటలు వున్నది రేపటి బయలుదేరితే ఢిల్లీలో మంగళ రైలెక్కి

2 వ పేజీ చూడుడు

గాంధి - ఆజాద్ కోశాయి సమాలోచన

"మనోహర్" విల్లాలో

సిమ్లా జూన్ 28 భూలాభాయి దేశాయి గారు ఈ అర్ధరాత్రి మహాత్మాగాంధీతో సమాలోచన జరిపారు

దేశాయిగారు వచ్చిన కొంచెం సేపటికే అంటే సాయంత్రం 4-15 గంటలకు- రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌గారు కూడా గాంధీజీ వద్దకువచ్చారు ఆజాద్‌వచ్చిన అరగంటసేపటికే దేశాయిగారు వెళ్లిపోయారు ఆ పిమ్మట ఆజాద్ గాంధీజీ ఉభయులూ సమాలోచన జరిపారు

మనోహర్‌విల్లా లో మౌలానా ఆజాద్ మహాత్మునితో రాత్రి దాదాపు 7 గంటలవరకూ సంభాషిస్తూనే వున్నాడు

లీగ్ ప్రతినిధులతో జిన్నా సమాలోచన

సిమ్లా, జూన్ 28 లీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా సిమ్లా సమావేశానికివచ్చిన ముస్లిం లీగు ప్రతినిధులతో యీ రాత్రి 90 నిమిషాలసేపు చర్చ జరిపాడు ఈ సమాలోచనల ఫలితం ఏదైనదీ ప్రకటన ఏమీ వెలువడలేదు ఒక ప్రముఖ లీగు ప్రతినిధి యీరా అన్నాడు "ఈవ్యవహారంలో యీ బాధ్యత లార్డ్ వేవెల్‌దే"

లీగు ప్రతినిధి యీరా అనడంలో అంతర్యమేమై వుంటుంది?

జిన్నా వేవెలు సంభాషణలు
2 వ పేజీలో

రాజప్రతినిధి భవనంలో బుధవారం ఉదయం 11 గం నాయకుల సమావేశం ప్రారంభమైనప్పుడు కాంగ్రెసు లీగు సంస్థల తరఫున జరిగిన సమాలోచనలవల్ల ఏవిధమైన ఒడుబడిక కుదరలేదని ఉభయ సంస్థల ప్రతినిధులు లార్డ్ వేవెల్‌కు తెలియజేస్తారన్నదే లీగు ప్రతినిధి కూటములలో ని అంతర్యం

"లీగ్ ప్రతినిధులలో భేదాభిప్రాయాలు లేవు"

నవాబ్‌జాదా ప్రకటన

ముస్లింలీగ్ కార్యదర్శి నవాబ్‌జాదా లియాకత్ అలీఖాన్‌గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు "సిమ్లా సమావేశానికి వచ్చిన లీగ్ ప్రతినిధులకూ, నాకూ మధ్య అభిప్రాయ భేదాలు వస్తున్నట్లు కొన్ని పత్రికలు ప్రచారం చేసినవి సర్వ అబద్ధం ఎన్నో రుద్ధాంతాలు కలవలేనిగా చెప్పవలసి వస్తున్నది ఇందులో ఏలాంటి భేదాభిప్రాయాలు ప్రతి విషయంలోనూ పండితూ ఏకాభిప్రాయం"

సిమ్లాలో నిరాశాభావం

పంత్-జిన్నా సమాలోచనలు తిరిగి జరుగనందుకు

వేవెల్ సభను భగ్నం కానివ్వరు

ఆచార్య యన్. జి. రంగా, యం. ఎల్. ఏ.
ఆంధ్రపత్రికకు ప్రత్యేకం

సిమ్లా, జూన్ 29 నిన్న పంత్-జిన్నా సమావేశము తిరిగి జరుగకపోయేసరికి ఇక్కడ ఒకవిధమైన నిరుత్సాహభావం ఏర్పడింది. (మా ప్రత్యేక విలేఖరిన్నీ, స్వకీయ విలేఖరిన్నీ, ఇతరవార్తా సంస్థలున్నూ ఇదేభావాన్ని వెల్లడిస్తూ పంపిన వార్తలు స్థలాంతరమున ప్రకటింపబడినవి) పంత్ తాను చేయవలసినదానికంటె ఎక్కువే చేసినానని చెప్పవచ్చును కాంగ్రెస్‌దోరణిని విస్పష్టంగా లీగ్ అధ్యక్షునికి తెలిపినారు లీగ్‌వైఖరి ఏమిటో అంతస్పష్టంగానూ, ఖచ్చితంగానూ తెలుపవలసిందని జిన్నాసాహెబ్‌ను పండిట్‌పంత్ కోరినాడు.

కాంగ్రెస్‌కోరికలు న్యాయంగాఉన్నవి కాదనడానికి లీగ్ అధ్యక్షునికైనా వీలుగాలేదు మార్గాంతరము లేక జిన్నాసాహెబ్ వేవెల్ సహాయమును అర్థించినారు అయితే జిన్నాసాహెబ్ కృతకృత్యుడైనట్లు తోచదు

లార్డ్ వేవెల్ ఎవరినిరంకుశ చర్యలనూ సహించేమనిషి కాదు. తనసభ సఫలంకావడానికి అభ్యంతరాలను కలిగించేదోరణిని బొత్తిగా సహించడు

ఇంక జిన్నాసాహెబ్ ఏమిచేస్తాడు?

ఈ ప్రశ్నకు ముస్లింలీగ్ ప్రధానులే జవాబు ఇవ్వగలరు ఉన్న మంత్రిత్వాలను నిలబెట్టుకొని పోయినవాటిని తిరిగి సంపాదించుకోవాలనే ఆలోచన వీరికి ఉన్నదా లేదా? ఉంటే జిన్నాసాహెబ్ పరిష్కారానికి ఒప్పుకునేటట్లు చేయవలసిన బాధ్యత వారిపైనే ఉన్నది

అలా గానిపక్షంలో లీగ్ ఇకముందు బ్రిటిషు అధికార అనధికారవర్గాల "మైత్రి"ని వదులుకోవలసివస్తుంది. ఈ యుద్ధ కాలములో బ్రిటిషు పాలకుల చలవవల్ల లభించిన ప్రయోజనాల నన్నింటినీ వదులుకోవలసివస్తుంది

లార్డ్ వేవెల్ సభ భగ్నమైపోవటానికి సిద్ధపడే ముందుకూడా లీగ్- అధికార సంకర్షణం ఆలాగే ఉండిపోతే ఇండియాలో బ్రిటిషువారు ఆడుతూఉన్న నాటకం బహిరంగమైపోతుంది

బ్రిటిషు ఎన్నికల్లోనూ, అంతర్జాతీయ వ్యవహారాల్లోనూ ప్రయోజనాన్ని కాంక్షించి కాకపోతే ఈ వేవెల్ పథకం ఎందుకు అనే ప్రశ్న కలెత్తక తప్పదు

వైస్రాయి వేవెల్ విఫలుడైతే ప్రపంచ బ్రిటిషు ప్రజలు సామ్రాజ్యవాదులన, కులతత్వవాదులనూ నిందించక పోరు అసలురహస్యం బయటపడిపోతుంది

కాంగ్రెస్ సమావేశం ప్రారంభంనుంచి ఆరు నిమిషంవరకూ ప్రపంచ స్వాతంత్ర్యం దృష్టిలో ఉంచుకొనే వ్యవహరించినదన్న విషయము కూడా ఎప్పుడూ కాగలదు

(2-వ పేజీ చూడుడు)

వర్కింగ్ కమిటీ సమావేశం!

ఆజాద్ పిలుపు

సిమ్లా జూన్ 29 కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశాన్ని సిమ్లాలోనే తక్షణమే జరపడానికి మౌలానా ఆజాద్ నిర్ణయించాడు పేరుపేరు వరసన ఆహ్వానాలు పంపడానికి వ్యవధి లేదు కాబట్టి, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులందరూ ప్రత్యేక ఆహ్వానం కోసం ఎదురుచూడకుండా దిన్నీ అధికార ప్రకటనగా భావించి సిమ్లాకు రావలసిందని రాష్ట్రపతి కోరుతున్నాడు

సభ్యులందరూ సిమ్లా చేరిన తర్వాతగాని వర్కింగ్‌కమిటీ సమావేశం ఎ తేదీన జరిగేదీ నిర్ణయించడానికి వీల్లేదని ఆజాద్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేశారు

సిమ్లాసమావేశం తిరిగి వాయిదా!

జూలై 14 సమర్థ్లీ సభ జరిగే సూచన

సిమ్లా, జూన్ 29 ఇక్కడ నాయకుల సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 12_15 గంటలవరకు (ఒక గంటా 15 నిమిషాల సేపు) చర్చజరిపింది తర్వాత సభను వాయిదా వేశారు

నాయకుల సభ తిరిగి జూలై 14 వ తేదీ శనివారంనాడు సిమ్లాలోనే జరగవచ్చునని తెలుస్తున్నది

పంత్, రాజాజీ

35 నిమిషాలసేపు వున్నారు

సిమ్లా, జూన్ 29 నేడు సమావేశం కానున్నదంటే జనాలు గుంపులుగుంపులుగా వచ్చారు, గోవిందవల్లభ పంత్‌గారు మొదటి ప్రతినిధులు వచ్చి పోయినతర్వాత 35 నిమిషాలపాటు రాజప్రతినిధి భవనంవద్దనే వుండిపోయారు

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం అయిన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా రోజుకొకటి పుచ్చుకొన్న సంతానవతులగుదురు 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను 8 వ రాత్రినుంచి నియమం అక్కరలేదు

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానమిత్తుపెట్టింది

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుంగును

వెల రు 2/8/- పోస్టేజి రు 0-9-0 వెరసి

ఆర్డర్లను యీ గీసిన అడ్రసుకు పంపుకోండి —

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి డి టి పోబా 34, ఢిల్లీ 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T Post Box 34, DELHI

ర్ప్ జలసంధి విషయమై ప్యా ఉత్తరప్రత్యుత్తరాలు

సమావేశంలో చర్చకు రానున్న అంశాలు

బర్లిన్‌లో సమావేశంలో పరిష్కారం పెట్టనంద వల్లా టర్కీకి ఎలా చర్చకు

రష్యా ముఖ్య విరంగా జరుగు కాని రిషలో నాక్ దేశాల మీ ప్రమేయం

టర్కీ సెల్స్ విషయంలో మాంట్రోలో సమావేశం చాలా వరకు విఫలయోగం చేసేటట్టి టర్కీతో స్నేహ పరస్పర సహాయ ఒడంబడిక చేసుకోవాలని రష్యా అడుగుతున్నట్లున్నది ఆ ఒప్పందం కుదిరితే టర్కీ ఓడలూ తప్ప ఏ ఇతర దేశపు ఓడలూ ప్రయాణించరాదని రష్యా నిర్బంధిస్తున్నదనుకుంటున్నారు ఇది ఇట్లా జరిగితే టర్కీ సేంగుకు గాను రష్యా పైచేరా

(4 వ పేజీ చూడుడు)

బెంగాల్ నాగపూర్ రైల్వే

పూరీ రథజాతర మహోత్సవమునకు రైలుప్రయాణ నిషేధము

పూరీ, నభుగోపాల్, భువనేశ్వరము లందు జరుగు పైయుత్సవమునకు పోవుచున్నట్లు తలంపబడిన యెవరికీగూడ, భారత దేశరక్షణ నిబంధనలక్రింద ఒరిస్సా గవర్నమెంటువారు జారీచేసిన వుత్తరువుమేరకు, దిగువ తెలిపిన స్టేషనులమధ్య ప్రయాణములకు రైల్వేలవారు టికెట్లు జారీచేయరు.

కటక్, బలుగాన్ (రెండుసహా) స్టేషనులమధ్య అన్నిస్టేషనులకు, డెలాంగ్, పూరీ (రెండుసహా) మధ్య అన్నిస్టేషనులకు, 1945 జులై 6 వ తేది మొదలు 19 వ తేదివరకు (రెండురోజులు సహా). కటక్-పూరీ-బలుగాన్ సెక్షనుమీద యే రెండుస్టేషనులమధ్య స్టేషనుకైనను ప్రయాణము చేయు ప్రయాణీకుడు రూ॥ యీ నియమము వర్తించును.

కిమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు

నోటీసు

ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ, లిమిటెడ్, రాజమండ్రి

మేము ఎజెంట్లకు యిందుమూల మున రైలియ రచుచేయనగా మెసర్సు బెయిర్టాన్ ఆట్టా అండ్ కంపెనీవారిని, కంపెనీ మేనేజింగ్ ఏజంట్లుగా నియమించుచు కంపెనీకి మెసర్సు బెయిర్టాన్ ఆట్టా అండ్ కంపెనీవారి నిని జరిగిన 1940-వ సం॥ జూన్ 3 వ తేదినాటి కంట్రాక్టు నిబంధన యొక్క "సంగ్రహము"న్ను, దరు కంట్రాక్టుకు మెసర్సు బి ఎస్ ఆప్టే మరియు తత్ఖ్ బుక్రాయ్ ఎం కరండయా, కాంట్రాక్టరు గల యింటరెస్టు గురించిన "మెమొరాండమును" న్ను యిండియన్ కంపెనీస్ ఆక్టు సెక్షను 91 ననుసరించి కంపెనీ రిజిష్టర్ హోల్డర్లకు పంపబడియున్నవి.

ఖనీ జిల్లా ఆఫీసులో కంపెనీ రిజిష్టర్డు రెజిస్టరైన కంట్రాక్టును తనిఖీ చూచుకొనవచ్చును.

ఏ షేర్ హోల్డరయినా కావలసి కంపెనీ వారికి గ్రాంకొన్న మొదల సదరు కంట్రాక్టు పరిపూర్ణ నకలు ప్రతియొకటి పంపబడును

(బోర్డువారి అనుమతిని)

ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ, లిమిటెడ్,

బెయిర్టాన్ ఆట్టా అండ్ కో,

24-6-45 మేనేజింగు యేజంట్లు

MACHINERY FOR SALE

70 B H P National Cold Star Engine Engin 38 B H P Black stone cold starting double fly wheel yp 6 M Ruston M Class 26 B H P 5 M Ruston M Type M Class 20 B H P 20/22 Cross ley Cha Model Double Fly wheel cold starting 7 B H P Lister Cold starting 60/65 Tanges Gas Engin with Woodrefuse Tar tracting Gas Plant For fu th particulars please pply in Engl sh to

S DORAISAMY & SONS

Palakarai Trichinopoly

Del Mach n Telephone 139

TRADE IN BOMBAY

Bombay m rl ets in Cotton, Bull o & Shares offer huge profits We specialise in forward transactions of all commodities Our prompt and efficient service is at the disposal of bonafide customers

Write for Terms of Business :

SARUPCHAND & CO , LTD.,

Advani Chambers

Fort BOMBAY

కొత్తరకాలు! గ్రాండ్ పోర్టర్!!

నగరము బంగారు - కావలసినప్పుడు. కొన్నుచేసుకోవచ్చును.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టువేసినవి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు తొడగబడి యుంది. కొద్ది ఖర్చుతో ఎక్కువ గౌరవము.

ఉంగరము 1-8 కూ. 10-0-0.

బిళ్ళ చెయిన్ కూ. 0-10-0.

టి సి నాగలింగప్ప & కో

280 కార్టాక్సులోన్,

ఎ టి, మద్రాసు.

ఏజంట్లు - శ్రీ కె ఎస్ తిప్పుస్వెట్టిగారు, గోపువారి స్ట్రీట్, బెజవాడ.

సిబాకో

డ్రైహ్యాండ్లర్ స్కిన్స్ నంబర్లు 1, 7

మంచి పెంపరులో తయారైనవి. మన్నికలవి. మీ వర్తకులవద్ద కొనండి. లేక, ఇండస్ట్రీస్ అండ్ ట్రేడ్స్ కార్పొరేషన్ 109, మింట్ స్ట్రీట్, మద్రాసు వద్ద కొనండి.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి

1945 సం॥ జూన్ 30 శనివారం

శ॥ పం సా 5-22 శ॥ రా 2-3 వర్జ్యం ప 9-53 మొ 11-25 కు.

బ॥ షష్ఠి జూలై 1 ఆదివారం

ఆ॥ షష్ఠ 3-24 పూర్వాభా రా 12-31 వర్జ్యం ఉ 8-3 మొ 9-34 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి

శనివారము

కాంగ్రెస్‌కు బాధ్యత ఉండదు

సిమ్లాసభ ఆరంభమైన మూడవ నాటికే దానికి ముప్పువచ్చినట్లు వార్తలు వస్తున్నవి. కాంగ్రెసు-లీగు ప్రతినిధులకు ఒడంబడిక కుదురక పోవటమువల్ల ప్రతిష్టంభన ఏర్పడినదనీ, సభ జయప్రదము కాకపోవచ్చుననీ ఇక్కడి ప్రజ లనుకొనకముందే లండనులో ఈ అభిప్రాయము పాతుకొనుచున్నది. భారత అధికార వర్గములు అపుడే బ్రిటిషు అధికార వర్గములకు తమ నివేదికల నంపుతున్నారన్నమాట. ఆ విషయమెలా ఉన్నప్పటికీ కాంగ్రెసు-లీగు ప్రతినిధులకు ఒడంబడిక కుదురలేదనువార్త ధ్వనిపడినది. అందువల్ల సిమ్లాసభ గమనాభివృద్ధికి నిరోధము కలిగినది. అక్కడ ప్రతినిధుల బసలలో నిరాశాభావము ఆచ్ఛాదించినట్లు తెలియుచున్నది. సిమ్లా సమావేశమువల్ల ప్రస్తుత రాజకీయ పదజాలమునుండి, అంతరించి పోగల దన్న "ప్రతిష్టంభన" పదము సిమ్లా కొండలలో తిరిగి ప్రతిధ్వనించుచున్నది.

కాంగ్రెసు-లీగు ప్రతినిధుల మధ్య ఏర్పడిన భేదభావములకు కారణమిది అని ఇంతవరకు అధికార పూర్వకముగ ప్రకటింపబడనప్పటికీ, పత్రికా విలేఖరులుపంపుతున్న వార్తలనుబట్టి తాత్కాలిక ప్రభుత్వసభ్యుల నియామక విషయములో నని తెలియవచ్చుచున్నది. కాంగ్రెసు అధ్యక్షుడు ఎంత సమాధానమార్గ మవలంబించుచున్నప్పటికీ లీగు అధ్యక్షుడు మాత్రము తన పూర్వ విధానమునే అవలంబించి ముస్లిమ్ ప్రాజాపత్యమంతా తన లీగుకే చెందవలెనని పట్టుపడుచున్నాడు. కాంగ్రెసు-లీగుల తత్వవివేచనకు ఈ రెండు సంస్థ లిప్పటిలో అవలంబించిన వైఖరులే తార్కాణములు. "వైస్రాయి కార్యవర్గంలో ఏ తెగవారెంతమంది ఉండాలనే దాని విషయంలో కాంగ్రెసుకు ఆట్టే పట్టింపులేదు. ఏ పద్ధతిని ఆధారంగా పెట్టుకుని వారి వారికి ప్రాతినిధ్యం ఏర్పాటు చెయ్యవలెనన్న దే ముఖ్యవిషయం" అని కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానాఅజద్ మా పత్రికా విలేఖరికి తెలిపిన విషయమును బట్టి ఈ సమావేశములో కాంగ్రెసు ఏ వైఖరితోను ఉద్దేశముతోను పాల్గొనుచున్నదో వ్యక్తము కాగలదు. కాంగ్రెసు జాతీయ సంస్థ, దానికి మత, కుల భేదములులేవు. భారత స్వాతంత్ర్యమునకు సంబంధించి నంతవరకు అన్ని సంఘముల తరఫున వ్యవహరించుటకు హక్కును కలిగియున్నది. అందువల్లనే హిందూమహాసభకు ఆహ్వానము లేకపోయినప్పటికీ భారతీయ జాతీయ సంఘటితమగు ఆకాంక్షించిన సంస్థ కాబట్టి సిమ్లా సభకు తన అధ్యక్షుని పంపనది. హిందూమహాసభను ఆహ్వానించక పోవుటవల్ల కాంగ్రెసును హిందూ సంస్థగా మార్చి చన్నాగారి వాదమును రాజప్రతినిధి అంగీకరించినాడని, దానికి కాంగ్రెసుకూడ అంగీకరించినదని విమర్శలు బయలు దేరినవి. రాజప్రతినిధి ఉద్దేశమేమైనప్పటికీ కాంగ్రెసు ఆభావముతో ఆహ్వాన మంగీకరించలేదు. జాతీయ సంస్థగానే ఆహ్వాన మంగీకరించినది. అదికాక సభను సమావేశపరచినది రాజప్రతినిధి. దాని పని తాత్కాలిక కార్యవర్గమునకు సభ్యులను సూచించడమే కాని రాజ్యాంగ నిర్మాణమును చేయుట కాదుగదా? కాబట్టి కాంగ్రెస్ జాతీయ తనుకంకించి హిందువులకు రక్షణయుండదు అనిఅనుమానించినపుడే కాంగ్రెసును విమర్శించవలసియున్నది. ఇంతవరకు కాంగ్రెసు ప్రతినిధి అవలంబించిన వైఖరి అట్టి అనుమానమునకేమాత్రము తావిచ్చుటలేదు. మీదు మిక్కిలి స్వచ్ఛమైన జాతీయదృక్పథమునే ప్రదర్శించుతూ వచ్చినది. తనకు మాత్రము, మూడు స్థానములున్న చాలునని, ముస్లిమ్ లీగును మూడు తీసికొనమనీ, రెండు స్థానములు లీగేతర ముస్లిమ్‌లకు ఇవ్వమనీ, నిమ్నజాతులకు రెండు స్థానములుండవలెనని కాంగ్రెసువారు సూచన చేయుచున్నారు. ఈ పద్ధతి వల్ల లోపము లేలా ఉన్నప్పటికి దేశములో ఉన్న ప్రధాన రాజకీయ వైఖరులకు సమానమైన, న్యాయమైన ప్రాతినిధ్య మేర్పడగలదు. ఈ విధమైన సూచనచేయుటవల్ల కాంగ్రెసు తాను స్వచ్ఛమైన, నిజమైన జాతీయ సంస్థయని వెల్లడిచేసికొనినది. లీగుకు తనతో సమాన ప్రాతినిధ్యమిచ్చినది. అంతేకాక లీగేతరులు, జాతీయ దృక్పథముకల ఇద్దరు ముస్లిమ్‌లకు కూడ స్థానములను సూచించినది. ఈ ఏర్పాటువలన హిందూ ప్రతినిధులకు లోపముజరుగుననుటకు అవకాశములేదు. కాంగ్రెసు అందరికీ దారిచూపి మార్గదర్శి అయినది. భారత ప్రజలకు అధికారము కావలెనుగాని, తనకు కాదని ఆగస్టు తీర్మానములో ప్రకటించిన భావముయొక్క సత్యము దీనివల్ల వ్యక్తమగుచున్నది.

వెనుక క్రిప్సురాయబారము భగ్నమవుటకు కారణము, కాంగ్రెసు అధికారాపేక్ష కారణమని ప్రచారము సాగించి యుండిరి కాని, క్రిప్సు సూచనలు తగినంత అధికారము భారతీయుల పరము చేయకపోవుటవల్ల అని వారు గుర్తించలేదు. ఈ పర్యాయము సిమ్లా సమావేశము విఫలమైన అది జిన్నాగారి మంకుపట్టువల్లనూ, రాజప్రతినిధి ఆయనకు లొంగిపోవుటవల్లను అని జగమెరుగవలెను.

బర్మాలో గస్తిచర్యలు

క్యాండి, జూన్ 28: మిత్రవిమానాలు నిన్నటిరోజున బోయాగి ప్రాంతంలోని లక్ష్యాలపై దాడి గావించాయి. వాటి మూలాన కొన్నిమంటలు లేచినవి. సిట్టాంగ్ సరిహద్దులో 3 పడవలను ముంచి 13 పడవలను నాశనమొనర్చినవి.

తాత్కాలికి 12 మైళ్లు యీశాన్యంలో భారత పహరా వైరికులు 11 మంది శత్రు గస్తీసైనికుల జట్టుగావున్న 7 గురిని చంపారు. శత్రుసైనికులు పూర్తిగా సాయుధులై యున్నప్పటికీ ఎక్కువగా ప్రతిఘటించలేదు.

'కాంగ్రెస్ ఆదేశమేఉంటే దేశంప్రచండంగా ప్రవర్తించేది'

'1942 ఉద్యమాలకు పూచీ నాపైన వేసికొంటున్నాను'

కాదని తొలిగిపోవటం ఇష్టంకాదని పండిత నెహ్రూ ప్రకటన

అలహాబాదు, జూన్ 28: "నాయకుల నిర్బంధానికి 10 రోజులు గుడుగాగానే కాంగ్రెసు దేశానికి యీయాం పనులు చేయండని ఆదేశమిచ్చిఉంటే స్వతఃసిద్ధంగా జరిగిన దానికన్న విస్తారంగా బ్రహ్మాండమైన సంక్షోభం కలిగిఉండేదనటం నిస్సందేహమని పండిత జవహర్‌లాల్ నెహ్రూ స్థానిక పత్రికా రచయితలతో సంభాషిస్తూ చెప్పాడు. అయితే నిజానికి కాంగ్రెసు ఎలాటి ఉత్తర్వులూ ఏ ఉద్యమానికీ సాదరు చేయలేదు. ఇది విస్పష్టమని నెహ్రూ పెల్లడించాడు. "ఆగస్టు ఉదంతాలలో దేశంలో జరిగిన దానికంతకూ వ్యక్తిగతంగా నేను పూచీపైన వేసుకుంటున్నాను. ఈబాధ్యత నాది కాదని, దులిపేసుకొని పక్కవాటుగా నిలబడి పోవటం నాకిష్టం కాదు. కాని కాంగ్రెసు ఏదో ఉద్యమాన్ని ఏర్పాటు చేసిందనటం ఎంత విచిత్రమో "అంత శుద్ధ తప్పు"ని నెహ్రూ వివరించారు.

అలహాబాదు జర్నలిస్టుల ఎసోసియేషన్ వారు యీ సమావేశం యీ సాయంత్రం ఏర్పాటుచేశారు. నెహ్రూ 2 గం సేపు మాట్లాడారు. ఈసందర్భంలో ఎసోసియేషను వారు నెహ్రూకు విందు చేశారు.

ప్రసంగవశాన ఆయన యిలా చెప్పాడు.

"బ్రిటిషు ప్రభుత్వము ఆగస్టు ఉదంతాలను అణచివేయవలెనని చేసిన దానికి నేను నిందించను. కాని దేశీయ పోలీసు సిబ్బందిలోను, అధికార్లలోను కలిగిన అవినీతికి అపప్రతిష్ఠానికి విస్వాలత కలుగుతున్నది. స్వదేశీయులను వాడుకుచిన పద్ధతి, వాళ్ళల్లో ప్రబలిఉన్న దురాచారాలు నీతి మర్యాదలకు నిస్సంచేటు, తలవంపు. అవినీతి ప్రబలి ఇలా భ్రష్టులైనందున వీళ్ళద్వారా "కొత్త సంపన్నవర్గం" దేశంలో బయలుదేరింది. దేశంలోనుంచి యీఅసుద్ధాన్ని ఎలా ఊడ్చిపారవేయటమా అన్నది పెద్దప్రశ్నగా తోస్తున్నది. విన్నదాన్ని బట్టి లంచగొండితనానికి పాడుపనులకు లోబడి ఆదురాచారాలతో మైలపడనిప్రభుత్వశాఖ అంటూలేదు. బహుశః న్యాయపాలనాశాఖకు చెందిన కింది ఉద్యోగులు కొంద రేమన్నా మడి కట్టుకు కూచోవాలని యత్నించారేమో గాని, యీపత్తు ప్రభుత్వవ్యవస్థ కలుషితమై పోయింది."

దేశంలో ఆర్థిక ప్రణాళిక నెరవేరి పలవంతే భారీయెత్తున పని తలపెట్టవలసి నెహ్రూ భావించాడు. బొంబాయి ప్రణాళిక కొంత గిట్టక పోయినా అందులో పెద్దయెత్తున పని తల పెట్టి నందుకు నెహ్రూ సంతోషించాడు. వీలైనంత తొందరగా భారీ యెత్తున ఆర్థిక పరిస్థితి బాగుపరచ వలెనని బొంబాయి ప్రణాళికలు ఉద్దేశించటం హర్షించదగినదని నెహ్రూ తెలిపాడు.

దేశాన్ని పరిశ్రమలమయం చేసే విషయములో వ్యవసాయము, పరిశ్రమ చేరోడువారోడుగా ఉండేవనిన్నీ, రెండూ అభివృద్ధి చెందవలెనంటే బాహుళ్యంగా ఉత్పత్తిని పెంపొందించటం అవసరమనీ, అందుకుముందుగా సేద్యగాంధ్రస్థితి బాగుపడవలెననీ నెహ్రూ సూచించాడు. దేశంలో పరిశ్రమలకు సుక్షేత్రమని నెహ్రూ అభిప్రాయము.

పరిశ్రమలను అదుపాజ్ఞలుచేసే విషయం ప్రస్తావిస్తూ ముఖ్యపరిశ్రమలు సంపూర్ణంగా రాజ్యాధికారానికి లోబడిఉండవలెనని, కీలకపరిశ్రమలకు ప్రభుత్వమే స్వంతదారుగా ఉండవలెననీ, అలా అయితేనే పారిశ్రామికాభివృద్ధి సంభవమనీ నెహ్రూ వెల్లడించాడు.

దేశంలోని మత కుల ప్రశ్న తన్నంతగా వేధించటం లేదన్నాడు నెహ్రూ. అందుకు హేతువు అది పెద్దప్రశ్నకాదని కాదు. నెహ్రూ యీప్రశ్నను వేరే దృష్టితో ఉపలక్షిస్తున్నాడు. చారిత్రకంగా ఎలా ఏర్పడింది, జాతీయపరిస్థితిలో ఎలా ఉద్భవించింది, అంతర్జాతీయ పరిస్థితిలో ఎలాటిస్థాయిలోఉన్నది నెహ్రూ పేక్షిస్తాడు. అలాచూస్తే ప్రశ్న పెద్దదే అయినా పరమ ప్రధానప్రశ్నగా తోచదు. దేశంలోని ప్రజలస్థితిని బాగుపరచుటయే పరమప్రధానం. నిరంతరం యీచిక్కును విడగొట్టవలెననేదే కాంగ్రెసు వైఖరిగా ఉంటూవచ్చింది. దేశస్వరాజ్యం కాంగ్రెసు ధ్యేయం, ఆధ్యేయప్రాప్తికి ఏది అంతరాయమైనా తొలగించవలసిందే నన్నాడు నెహ్రూ.

బర్మా, దక్షిణాఫ్రికా, సింహళద్వీపాలలోని భారతీయులకు సైపక్షికంగా సిద్ధించే సామాన్య పౌరహక్కులు హక్కులు లేకపోయినందుకు నెహ్రూ నొచ్చుకున్నాడు. కాని వారికి విశేషమైన హక్కులుకూడ వన్నాడు.

పిపిల్సువార్ యు. పి. ప్రభుత్వం నిషేధించినందుకు, సింధు ప్రభుత్వం సత్యార్థప్రకాశము 14 వ అధ్యాయము నిషేధించినందుకు నెహ్రూ గర్హించాడు. తన ఇష్టానిష్టాల ప్రమేయంలేదు. నిషేధాజ్ఞలు తప్పనిసరి. ప్రజల స్వేచ్ఛకు భంగకరాలు. అంగుకని గర్హిస్తున్నానన్నాడు నెహ్రూ.

యునైటెడ్ ప్రెస్ ఇంకా అదనంగా యీ సమాచారం లెలుపుతున్నది. "నా ప్రజలు చేసినదానికి పూర్తిబాధ్యత వహిస్తున్నా"నని నెహ్రూ ప్రజలకు కాంగ్రెస్ ఏమీ చెప్పి ఉండనందుకు చింతించాడు.

కాంగ్రెస్ ఉద్యమం సాగించి ఉంటే జరిగిన దానికన్న నూరు రెట్లుగా విజృంభించి ఉండే దని రాష్ట్రపతి ఆజాద్ అహ్మద్నగరం కారాగారం నుంచి వైస్రాయి లిన్లిత్గోకి వ్రాసిన లేఖలో తెలిపాడు.

ప్రభుత్వం చేసినదానికేమీ అనకపోయినా ప్రభుత్వచర్యలను ప్రజల సమక్షాన పెడతాను. బ్రిటిష్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసే రివాజున్నది కనుక ప్రజలకు తెలియబరచవలసిన అగత్యం ఉందన్నాడు.

ఆర్థిక ప్రణాళిక వేసేప్పుడు నిర్వహణ ప్రజాతంత్ర పద్ధతిని జరుగుతుందా, ఏ వర్గమో మనిషో కట్టుకొని స్వాధికారంగా నడపడమేనా అన్నది విచారించవలె నన్నాడు.

ప్రభుత్వానికి చిన్న పరిశ్రమలపై కొంత అధికారం ఉండవలెను.

భాషా వివాదమును గురించి అడగగా ప్రజాభిప్రాయం తెలుసుకుంటే వాదులాడేవారు నూటికి కోటికి ఒకరైనా ఉండరన్నాడు.

చివరకు ముగిస్తూ పత్రికలవారు దేశంలోపలకు గ్రామాల్లోకి పోయి అక్కడ ప్రజల నిజస్థితి తెలుపమని నెహ్రూ హెచ్చరించాడు.

జిన్నా - వేవెల్ సంభాషణలు

"ముస్లిం ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ముస్లిం లీగ్‌దే"

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

సిమ్లా, జూన్ 28: కాంగ్రెస్-లీగు ప్రతిష్టంభనం పూర్తిఅయింది. ముస్లిం సభ్యులలో ఇద్దరినైనా తాను ఎన్నుకోవాలని కాంగ్రెస్ కోరుతూఉన్నది. కార్యవర్గసభ్యులందర్నీ సూచించే విషయంలో కూడా కాంగ్రెస్ తనకు హక్కుఉన్నదనీ, ఉండాలనీ కోరుతూఉన్నది. జిన్నాసాహెబ్ ఆఖరుకు ముస్లిం స్థానాలలో ఒక్కస్థానాన్ని అయినా ఇతరులకు ఇవ్వడానికి వీలు లేదు అంటున్నారు.

నిన్నవైస్రాయి వేవెల్‌తో జరిపిన రెండుగంటల చర్చలోనూ, ముస్లింలీగ్ వైఖరిని స్పష్టంగా తెలియచేయడానికి ప్రయత్నించినారని తెలుస్తూఉన్నది. (ఆచార్యరంగాగారివ్యాసం చూడండి) వెనుక తనకూ లిన్‌లిత్‌గో ప్రభువుకూ జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల సారాంశాన్ని నివేదించారు.

విస్తరింపబడిన కార్యవర్గంలో ముస్లిములను ఎన్నుకునే హక్కు లీగుకు ఉన్నదని ఆనాడు లిన్‌లిత్‌గో అంగీకరించి ఉన్నాడనీ. అందుకు ప్రతికూలంగా ఈనాడు లార్డ్ వేవెల్ ప్రవర్తింప వీలు గాదని జిన్నా సాహెబ్ వాదించినారు.

నేటి సమావేశములో కార్యవర్గ సభ్యుల సంఖ్య, ఎవరెవరికి ఎన్ని స్థానాలు ఉండాలి అనే విషయం గురించీ, ఈ పేర్లను ఏవిధంగా సూచించాలి అనే విషయం గురించీ చర్చ జరుగవచ్చు.

సమావేశం ప్రారంభం కాగానే పంత్-జిన్నాగార్లు తమ సంప్రతింపులు విఫలమైనవని నివేదిస్తారు.

తన పథకాన్ని అమలు జరుపడానికి వేవెల్ మరో ప్రయత్నం చేయవచ్చునని విషయజ్ఞులు భావిస్తున్నారు. నిజానికి నిన్నటిదినం ఆయన ఒక ప్రయత్నం చేయనే చేసినాడు. (ప్రత్యేక విలేఖరి వార్తలో అధిక వివరాలున్నాయి.)

రేపు వేవెల్ చేయబోయే సూచనలు ఏమిటి?

కార్యవర్గంలో ఎందరు సభ్యులు ఉండాలి అనే విషయమైన అభిప్రాయాన్ని తెలియచేయవచ్చు. ఈ సంఘంలో ఏవర్గాలకు ప్రాతినిధ్యం ఉండాలి? కీలక తరఫున కార్యవర్గంలో ఎందరు ఉండాలి అనేదికూడా ఆయన సూచించవచ్చును. కొత్త కార్యవర్గంలోని 15 మంది సభ్యులలోనూ 14 మంది భారతీయులు ఉంటారు. హిందువులకు ఐదు, ముస్లింలకు అయిదు, సిక్కులకు రెండు, నిమ్నజాతులకు ఒకటి, పార్సీలకు ఒకటి, ఈవిధంగా పంపకం జరుగును. ఈ ధోరణిలో రాజప్రతినిధి రేపటి సభలో ప్రకటించవచ్చు. ఆ తరువాత తనూ, ఆజాద్, జిన్నాలుకలసి సభ్యులను ఎన్నుకొంటామనిగాని లేక సభవారు సూచించే పట్టికలనుంచి తన కార్యవర్గాన్ని ఎన్నుకుంటాము అనిగాని, వేవెల్ చెప్పి ఆ ప్రకారం తన కార్యవర్గమును తయారుచేసి బ్రిటిష్ ప్రభుత్వానికి తెలిపేముందు సభలో ప్రకటించవచ్చు. సభికులు ఈ పట్టికకు అభ్యంతరం తెలిపితే తన పథకమును ఉపసంహరించుకోవచ్చును.

కాని ఈ పరిణామాన్ని నివారించుటకు తెరవెనుక విశ్వప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. వివిధరాష్ట్రాల ప్రధానులు అంతా చేరి ఒక పట్టికను తయారు చేయాలంటున్నారు కొందరు. నిన్న ధూలాభాయ్ దేశాయ్, లియాకత్ అలీఖాన్ గాంధితో మహాత్ముని నివాసమందు జరిగిన ఒక అరగంట సంప్రతింపులు జరిపినారు. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ జిన్నాసాహెబ్‌తో చాలా సేపు మాట్లాడినారు. యూనియనిస్టు ముస్లింకు ఒకస్థానం ఇమ్మని ఈయన జిన్నాసాహెబ్‌ను కోరి ఉంటారు.

లండన్, జూన్ 28 భారత ప్రధాని డాక్టర్ బి. వి. నారింగ్ మంకింగ్ నుండి మాస్కోకు ప్రయాణమైనాడని మాస్కో రేడియో యీదినం తెలిపెను.

8 మందికి తగ్గకుండా 12 కు మించకుండా

కాంగ్రెసు, లీగులు పేర్లు ఇవ్వవచ్చు

సిమ్లా, జూన్ 29: తమ తమ పక్షాలకు చెందిన వారిని అటు ముస్లింలీగు, ఇటు కాంగ్రెసు 8 మందికి తగ్గకుండానూ, 12 మందికి మించకుండానూ (ఒక్కొకసంస్థా) పేర్లను వైస్రాయికి ఇవ్వడానికి అనుమతి ఇచ్చారు. సిమ్లా సమావేశంలో పాల్గొంటున్న మిగతా పక్షాలు ఒక్కొకటి ముగ్గురు సభ్యులనో, లేక నల్గురు సభ్యులనో సూచించవచ్చు. అన్ని పక్షాలవారు తమ పక్షానికి చెందినవారి పేర్లను కూడా కొన్నిటిని సూచించడానికి అధికారం ఇచ్చారు.

విడివిడి సూచనలు?

సమాలోచనలు ఫలించనందున

సిమ్లా, జూన్ 29: కొత్తకార్యవర్గంలో పనిచేయవలసిన సభ్యుల పేర్ల జాబితాను అందరూకలసి తయారుచేయడానికి సమాలోచనలు జరిపారు. కాని ఈ సమాలోచనలు ఫలించనందున, ఆయా పక్షాలవారిని విడివిడిగా పేర్లు సూచించవలసిందని వైస్రాయి కోరినట్లు తెలుస్తున్నది.

నిరాశాభావం

(1-వ పేజీ తరువాయి)

కాన్ఫరెన్సు భగ్నం అయిందీ అంటే, లార్డు వేవెల్, బ్రిటిష్ రాజ్యాంగవేత్తలు రాజకీయసంగతి విఫలమైనట్లే. ఈప్రయత్నం విఫలంకావడాన్ని నర్చిల్ అయినా ఒప్పుకోడు. తన ఎన్నికల్లో ఈ విఫలత ప్రతిఫలిస్తుంది.

కాంగ్రెస్ న్యాయబద్ధమైన ధోరణి ఈదఫాజయించే అవకాశం లేకపోలేదు. అందుచేతనే కాంగ్రెస్‌వర్గాల్లో అంతర్గర్భితంగా ఆశాకిరణాలు గోచరించుతూఉన్నవి.

లీగ్ వర్కింగ్ సభ

15 రోజుల వ్యవధి జిన్నా కోరాడు

సిమ్లా, జూన్ 29: రాష్ట్రప్రతినిధి భవనంలో సమావేశం పూర్తికాగానే ముస్లిం లీగ్ ప్రతినిధులు ఇష్టాగోష్ఠి జరిపారు. లీగ్ వర్కింగ్ కమిటీని సమావేశపరచడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈ సభ ఎక్కడ ఎప్పుడు జరిగేదీ ఈ రోజే నిర్ధారణ చేస్తారు. వైస్రాయి కోరినప్రకారం ముస్లింలీగ్ కొన్ని పేర్లను కొత్తకార్యవర్గానికి ఇవ్వడానికి ఇష్టపడుతుందో లేదో రేపు వర్కింగ్ కమిటీ సభ్యులతో సమాలోచించి తర్వాతగాని నిర్ణయించడానికి వీలైదని జిన్నా అన్నట్లు తెలుస్తున్నది. ఇందుకు 15 రోజుల వ్యవధి ఇవ్వవలసిందని వైస్రాయిని జిన్నా కోరాడని కూడా వినికిడి. కాంగ్రెస్ అధ్యక్షుడు వర్కింగ్ కమిటీ సభకు పదిరోజుల వ్యవధికోరాడు.

మార్గాంతరం

(యునైటెడ్ ప్రెస్)

సిమ్లా, జూన్ 28: వైస్రాయి కార్యవర్గాన్ని ఏర్పరచేవిషయమై కాంగ్రెస్-లీగ్ సంప్రతింపులలో సంభవించిన తరగాడు ఏమిటో అని విషయజ్ఞులను విచారించగా ఈదిగువ అంశాలు తెలిశాయి:—

ముస్లిములకూ, సవర్ణహిందువులకూ సమానప్రాతినిధ్యం ఆశ్రయించడానికి అంగీకరిస్తూ, ఎంచుకోవలసిన 5 గురు ముస్లిమ్లలో ముగ్గురిన్ని ముస్లింలీగువారూ ఇద్దర్ని కాంగ్రెస్ వారూ ఎంచుకోవాలని కాంగ్రెస్ వారు సూచించారు. అంతేకాక మొత్తం పేర్లజాబితా అంతా కాంగ్రెస్, లీగ్ ఈ రెండుసంస్థల అంగీకారం పొందాలి.

ముస్లింలీగువారేమో, కాంగ్రెస్‌వారు ఒక ముస్లింను ఎంచడానికి ఒప్పుకొన్నారు. కాని, లీగు ముగ్గురు ముస్లిములనే ఎంచాలన్నదానికి ఒప్పుకోలేదు

మార్గాంతరం

దీనికి ఒకమార్గాంతరంకూడా సూచించారట. కార్యవర్గసభలో 6 గురు హిందువులూ, 6 గురు ముస్లిములూ ఉండాలనీ, ముస్లిమ్లు 6 గురిలో 4 గుర్ని లీగూ, ఇద్దర్ని కాంగ్రెసూ ఎంచుకోవాలనీ ఆసూచన.

ఏదో విధంగా సంతృప్తికరమైన సమాధానం కుదిరి, సమావేశం విజయవంతంగా ముగిసేటట్లు చేయడానికి జనాబ్ జిన్నాను నలుగురూ ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ వర్గాలలో సంప్రతింపులను పట్టిమాత్రమే ప్రధాన సమస్యల విషయంలో పట్టువిడవడానికి అంగీకరించకపోయినా ఏదో విగ్రహమైన సమాధానానికి వచ్చేందుకు కాంగ్రెసు ప్రయత్నించకపోవలె తెలుస్తోంది. ఐతే ఏదో ఒక మతానికో, వర్గానికో చెందిన సంస్థగా పరిగణింపబడడానికి మాత్రం కాంగ్రెసు సుతరాం సమ్మతించదు లీగుతో సమాధానం కుదరకపోయినప్పటికీ బ్రిటిషు ప్రభుత్వ ప్రతిపాదనలను కాంగ్రెస్ అంగీకరించడం అట్లాగే ఉంటుంది.

లీగులోని ప్రగతి వర్గాలు ఏదో ఒక సమాధానం కుదుర్చుకోవాలన్న పూనికతో వున్నారు.

రాజకీయవర్గాల ఊహలు

కార్యవర్గాని ఏవిధంగా ఏర్పరుస్తారు, అందులో ఎంతమంది సభ్యులు ఉంటారు అన్న విషయమయ్యే ఇక్కడి రాజకీయ వర్గాలలో ఊహలు జరుగుతున్నాయి ప్రస్తుతం అధికారులు కార్యవర్గంలో, వైస్రాయీ, వైస్రాయిపతీ కాక పదుగురు మాత్రమే ఉండాలని ఒక పరిమితి పెట్టేటప్పటికి ఆ సంఖ్య పెరగవచ్చునను కొంటున్నారు. ఒక భారత క్రైస్తవునికీ ఇద్దరు షెడ్యూల్డ్ జాతులవారికీ కూడా ప్రాతినిధ్యత ఉండాలంటున్నారు ఆంగ్లో ఇండియనులకూడా తమకు ప్రాతినిధ్యం కావాలంటున్నారు.

కాంగ్రెస్ కనక అధికారం స్వీకరించి పరిపాలనయాపత్తు కాంగ్రెస్ ఆధీనతలో ఉండాలనీ, పండిత జవాహర్ నెహ్రూలాంటివారు కార్యవర్గంలో టారని కాంగ్రెస్‌వర్గాల అ

ఈ మధ్యాహ్నం కాకుల బసలు చాలా హాయి. చాలామంది ఉన్నా, ఒక కాని రాశకు తావు ఇంకా జరుగుతు ఏకో ఒకటి జరు అన్నాడు. ముస్లి ఎన్నో విచిత్రాలు యనీ, హిమాలయ వంటివి జరగవ అన్నాడు.

నెహ్రూ

(1 వ

సిమ్లా, ఆదివారం లోపు సిమ్లా చేరడానికి పైతేం బరుగుతు